మెగాసిటీ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

హయత్‌నగర్: పదో తరగతి ఫలితాలలో హయత్‌నగర్ మెగాసిటీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారు. 39 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించగా 19 విద్యార్థులు 450 మార్కులకు పైగా సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ సుబ్బారెడ్డి తెలిపారు. విద్యార్థులకు పాఠాలతో పాటు క్రమశిక్షణ, ఉన్నత విలువలను బోధిస్తున్నామన్నారు.

ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం

చాదర్‌ఘాట్: చాదర్‌ఘాట్ నూతన ఇన్‌స్పెక్టర్ బ్రహ్మమురారిని ఓల్డ్‌మలక్‌పేట మున్సిపల్ కాలనీ సాయిబాబా ఆలయంలో గురువారం ఆలయ కమిటీ చైర్మన్ రామకోటేశ్వరరావు సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సాయిబాబా దర్శనానికి వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో చేగూరి మదన్‌మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యానికి స్పందన


సన్నబియ్యం తీసుకుంటున్న లబ్ధిదారులు

చాదర్‌ఘాట్: మలక్‌పేట సర్కిల్–1లో మొదటిరోజు సన్నబియ్యానికి లబ్ధిదారుల నుంచి విశేష స్పందన వచ్చిందని పౌర సరఫరాల శాఖ అధికారి నర్సింగ్‌రాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటిరోజు 14400 మంది లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకెళ్లారని కొత్తగా రేషన్ కార్డులో పేరు నమోదైన వారికి కూడా బియ్యం పంపిణీ చేశామన్నారు.

రితేష్..శభాష్



పదో తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య స్కూల్ ఎల్‌బీనగర్ బ్రాంచ్ ఐపీఎల్‌బ్యాచ్‌కు చెందిన మామిడి రితేష్ రెడ్డి 573 మార్కులు సాధించాడు. అత్యధిక మార్కులు సాధించిన రితేష్‌రెడ్డిని పాఠశాల యాజమాన్యం, కుటుంబ సభ్యులు అభినందించారు.

–సాక్షి,సిటీబ్యూరో



ఐక్యతకు నిదర్శనం.. కార్మిక దినోత్సవం

ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ కార్మిక సంఘాలు, పలు పార్టీల నాయకుల ఆధ్వర్యంలో జెండాలు ఎగరవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కార్మికులు సంఘటితంగా సమస్యలపై పోరాడాలని, శ్రామిక దోపిడీని అరికట్టాలన్నారు. ఇప్పటికీ వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

–ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


మేడే ఉత్సవాల్లో పాల్గొన్న సీఐటీయూ నాయకులు, కార్మికులు


జెండాను ఎగరవేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


ఎల్‌బీనగర్ మన్సూరాబాద్ డబుల్ బెడ్రూమ్ వద్ద..


ఆటోనగర్‌లో జెండాను ఆవిష్కరించిన కీసరి నర్సిరెడ్డి


వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీలో లేబర్ అడ్డా వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో..


మలక్‌పేటలో.. మేడే ఉత్సవాల్లో పాల్గొన్న అనంతయ్య, డి. శ్రీను, రాజు తదితరులు


శంకర్‌నగర్‌లో జెండాను ఆవిష్కరించిన సీపీఐ నాయకులు


ఎన్‌టీఆర్‌నగర్ మార్కెట్ వద్ద జెండాను ఆవిష్కరించిన సిఐటియు నాయకులు


హయత్‌నగర్ లేబర్ అడ్డా వద్ద జెండా ఆవిష్కరిస్తున్న అందోజు రవీంద్రచారి

భర్త ఇంటి ఎదుట ఆందోళన


సామాజిక కార్యకర్తలతో కలిసి భర్త ఇంటి ఎదుట ధర్నా చేస్తున్న అనూష

మలక్‌పేట: తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ భర్త ఇంటి ఎదుట ఓ మహిళ ఆందోళనకు దిగింది. బాధితురాలు అనూష వివరాల ప్రకారం.. పాతబస్తీ ఉప్పుగూడకు చెందిన అనూషకు మలక్‌పేట మూసారంబాగ్ శాలివాహనగర్ నివాసి వినయ్‌కుమార్‌రావుతో 2018లో వివాహం జరిగి ఓ కుమారుడు జన్మించాడు. బాబుకు అంగవైకల్యం ఉంది. వరకట్నంగా ఇచ్చిన ఆస్తులు అమ్మేసి, మరింత వరకట్నం తీసుకురావాలని అత్తింటి వారు ఇంటి నుంచి బయటికి గెంటేశారని ఆరోపించింది. 2022లో మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఈ వ్యవహారం కోర్టు వరకు వెళ్లింది. తన వద్ద ఉన్న బాబుకు నాలుగు సంవత్సరాలు చికిత్స చేయించానని, నెలకు రూ. 25 వేలు వరకు ఖర్చు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖర్చు డబ్బులు ఇవ్వమని భర్తను అడిగితే చికిత్స చేయిస్తామని చెప్పి బాబును తీసుకున్నారని, సంవత్సరం నుంచి బాబు ఆరోగ్య పరిస్థితి తెలియకుండా దాస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. తనకు న్యాయం జరిగే వరకు నిరసన తెలుపుతానన్నారు. బాబుకు జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని మహిళా సామాజిక కార్యకర్త ఇందిరా ప్రశ్నించారు.

'నాగార్జున' సత్తా

వనస్థలిపురం: నాగార్జున విద్యాసంస్థల విద్యార్థులు రికార్డు స్థాయిలో ఫలితాలను సాధించి మరోసారి సత్తా చాటారని విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి అన్నారు. ఇద్దరు 587 మార్కులు సాధించగా, 13 మంది 580పైగా సాధించారన్నారు. 560కి పైగా మార్కులు సాధించిన 79 మంది విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్‌పర్సన్ రజనీ విఠల్ రెడ్డి, అకాడమిక్ డీన్ రాజశేఖర్, సీఏఓ శేషారావు, ప్రిన్సిపాల్‌లు విజయ్‌కుమార్, మహేష్, రవీందర్‌రెడ్డి, మురళీ, ఇన్‌చార్జీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో విఠల్‌రెడ్డి

గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

వనస్థలిపురం: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి ఎన్జీవోస్‌కాలనీలో రూ. 1.95 కోట్లతో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయం భవన నిర్మాణానికి గురువారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మీప్రసన్న, జిట్టా రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


శంకుస్థాపనలో ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

తమ నాయకుడి పేరుకు ప్రాధాన్యం ఇవ్వలేదని శిలాఫలకం ధ్వంసం..

హస్తినాపురం: గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వనస్థలిపురం ఎన్‌జీవోస్ కాలనీలో నిర్మించనున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలు గురువారం శంకుస్థాపన



చేశారు. తమ నాయకుడికి అభివృద్ధి పనులలో ప్రాధ్యాన్యం ఇవ్వలేదని ఆరోపిస్తూ బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి, బీజేపీ అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వన్‌పల్లి శ్రీనివాస్‌రెడ్డి సాయంత్రం శిలాఫలకాన్ని ధ్వంసం చేశారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.